W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-7-2025



## గోవిందపురం సమస్యపై స్పందించిన యంత్రాంగం

### రెండేళ్ళ నిర్లక్ష్యానికి మహా పత్రిక కథనంతో పరిష్కారం




08

ప్రజల సమస్యలపై పత్రికల ప్రాముఖ్యత, నిబద్ధత గల జర్నలిజం ఎంత ప్రభావాన్ని చూపగలదో బోనకల్ మండలం గోవిందపురం గ్రామ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది.



## కొండబాల మార్పు ఖాయమా?

### బీఆర్ఎస్ ను వీడనున్న మధిర నేత

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ మార్పుల హెూరు మళ్లీ వేగంగా మారుతోంది. బీఆర్ఎస్ కు చెందిన కీలక నేత, మధిర నియోజకవర్గంలో గట్టి ఆధిపత్యం కలిగిన కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ చేరికకు రంగం సిద్ధం చేసుకుంటున్న ప్రకటన రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాష్ట్ర స్థాయిలో చైర్మన్ పదవికి హామీ తీసుకున్న ఆయన.. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పే సన్నాహాల్లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

06



## లాభసాటి పంటల సాగు దిశగా దృష్టి సారించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

04



08

# వర్ష బీభత్సం

ఖమ్మం, మహా

### సింగరేణి బొగ్గు ఉత్పత్తికి భారీ దెబ్బ

- తాలిపేరు ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తివేత
- కలెక్టరేట్ అప్రమత్తం - ముంచెత్తిన చెరువులు, వాగులు
- నిండుతున్నా జలాశయాలు.. వాతావరణ శాఖ హెచ్చరికలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బోనకాల్ మండలంలో అత్యధికంగా 113.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై జనం జీవితాలను చిగురుటాకులా ఊపేసింది. ఎర్రుపాలెం, మధిర, సత్తుపల్లి, నేలకోట మండలాల్లో భారీ వానల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల ధాటికి తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులో 28,600 క్యూసెక్కుల వరదనీటిని వదిలేంత స్థాయిలో 15 గేట్లు ఎత్తివేయాల్సి వచ్చింది. పలువురు రైతుల పంట పొలాలు నీట మునిగాయి.

### తాలిపేరు ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తివేత

చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు కు ఎగువ ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో 15 గేట్లను అధికారులు ఎత్తారు. 28, 600 క్యూసెక్కుల నీరు దిగువకు వదిలారు. ప్రాజెక్టు పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

### ఆనందోత్సాహాల్లో రైతులు

మొత్తంగా చూస్తే ఈ వర్షాలు పత్తి, మిర్చి, మక్కజొన్న వంటి ఖమ్మం జిల్లా ప్రత్యేక పంటలకు ఎంతో మేలు చేయనున్నట్లు వ్యవసాయ నిపు ణులు చెబుతున్నారు. అయితే తక్కువ వర్షపాతం నమోదైన మండలాల్లో మైక్రో ఇరిగేషన్, రైన్ గన్స్ వంటి ఆధునిక పద్ధతులతో వ్యవసా యానికి మద్దతు అవసరం ఉంది.

### వాతావరణ శాఖ హెచ్చరికలు

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో, రాబోయే మూడు రోజులు రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐ యం డీ హెచ్చరించింది. ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్‌లను జారీ చేసింది.

FOLLOW: @ANNTELUGU
24-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# అతి భారీ వర్షాల వేళ విద్యుత్ అప్రమత్తత అత్యవసరం

## వినియోగదారులు, రైతులు జాగ్రత్తగా ఉండాలి... ఖమ్మం సర్కిల్ ఎస్ఈ సూచన

**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో వాతావరణ శాఖ వరుసగా మూడు రోజులపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా వ్యవసాయ పనులలో తలమునకలైన రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి అన్నారు. వర్షపు కాలంలో విద్యుత్ ప్రమాదాలు అనూహ్యంగా సంభవించే అవకాశం ఉండటంతో, నిర్లక్ష్యానికే ప్రాణనష్టం దరిచేరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన హెచ్చరించారు. రైతులు ,ఇతర వినియోగదారులు స్వయంగా విద్యుత్ పనులు చేయరాదని, ఎప్పటికీ అర్హత కలిగిన విద్యుత్ సిబ్బంది లేదా అనుభవం కలిగిన ఎలెక్ట్రిషియన్ సహాయాన్ని మాత్రమే తీసుకోవాలని ఆయన స్పష్టంగా సూచించారు. వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫుట్ వాల్వులు, జి.ఐ పైపులు వంటి పరికరాలు ఎక్కువగా తడి వాతావరణంలో విద్యుత్ ప్రసారాన్ని గ్రహించి ప్రమాదాలకు దారి తీయగలవని ఆయన పేర్కొన్నారు. ఎర్తింగ్ సరిగా లేకపోవడం వల్ల తాకినవారికి షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉండే అవకాశం ఉందని, అందుకే ప్రతి వ్యవసాయ పంపు సెట్‌కు సరైన ఎర్తింగ్



ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే నాణ్యమైన ప్లగ్గులు, సెల్‌ఫోన్ చార్జర్లు ఉపయోగించాలి. తడి చేతులతో ఛార్జింగ్ లో ఉన్న మొబైల్స్‌ను తాకడం వల్ల దుర్ఘటనలు సంభవిస్తున్నట్లు గతంలో నమోదు అయిన సంఘటనలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

ఇందులోనే భాగంగా ఇంటి ఆవరణలో వదులుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు కనిపించినపుడు వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఊహించని షాక్‌లు వలన ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అలాగే ఇంటి ముందు రేకులు, దండెములు వంటివాటికి విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలన్నారు. గృహాలలో , దండెములపై బట్టలు ఆరవేసేటప్పుడు విద్యుత్ తీగలు తగిలితే దండెములకు కరెంట్ రావచ్చు. ఈ సమస్యకు పరిష్కారంగా ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలన్నారు. వర్షాకాలంలో పశు వులను మేతకు తీసుకెళ్లే కాపరులు విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, కరెంట్ తీగలు నేలపై పడి ఉంటే తక్షణమే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. షాక్‌కు గురైన వ్యక్తిని మిగతా వారు కరెంట్ ఆపకుండా తాకితే మరింత ప్రమాదం ఏర్పడుతుంది. కాబట్టి ప్లాస్టిక్ వస్తువుల సహాయంతో మాత్రమే బాధితుడిని విడదీయాలని వివరించారు.

# జీళ్ళచెరువులో వర్షానికి కూలిన ఇళ్ళు..

## పరిశీలించిన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు



**కూసుమంచి, జులై 23, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఇండ్లలో వరద నీరు నిలిచిపోయంది. కాగా ఎస్సీ కాలనీలో కత్తి ప్రసాద్ కు చెందిన రేకులు ఇళ్ళు అర్ధరాత్రి కుప్పకూలింది. ఎవరికి గాయాలు కాలేదు. దీంతో కుటుంబం మొత్తం నిండు వర్షంలో ఉండిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, పెంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, కత్తి వెంకటేశ్వర్లు, గోపి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి రాజేష్ కూలిన ఇంటిని పరిశీలించారు. వారికి ధైర్యం చెప్పారు. ఇళ్ళు కూలిన విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. అలాగే సైడ్ డ్రైనేజీలు పొంగి ఇండ్లలోకి నీళ్ళు చేరడంతో ఆ ఇండ్లను పరిశీలించారు. ఎస్సీ కాలనీకి పైనా ఉన్న కాలువ కొంత పూడి పోవడంతో వరద కాలనీకీ వచ్చినట్లు స్థానికులు నాయకులకు తెలియజేశారు. దీంతో ఆ కాలువను జేసీబీ సహాయంతో పూడిక తీస్తామని హామి ఇచ్చారు.

## పేషెంట్ల మనోబలం పెంచే పాలియేటివ్ కేర్ సేవలు

**ఖమ్మం,మహా:** భారతదేశ ఆరోగ్య రంగంలో పాలియేటివ్ కేర్ సేవలకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ సమయంలో, జిల్లాలో అందిస్తున్న సేవలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి సమీక్షించారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని ఆమె మంగళవారం ఉదయం సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేషంట్లకు అందుతున్న సేవలపై ఆమె ఆరా తీశారు. నొప్పులు, మానసిక వేదనలు, భయాలు, నిరాశలు వంటి సమస్యలకు ఎదురుగా నిలబడి వారికి సాంత్వన అందించే విధంగా ఈ కేంద్రం పనిచేస్తోందని ఆమె తెలిపారు. చికిత్సలతో పాటు పేషంట్లకు మానసికంగా ధైర్యం చెప్పే విధంగా నర్సింగ్ సిబ్బంది, డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరును ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – "పాలియేటివ్ కేర్ అనేది కేవలం వైద్యం మాత్రమే కాదు. ఇది పేషెంట్ల శారీరక–మానసిక ఆరోగ్యం కోసం అందించే ఒక పరిపూర్ణ సేవ. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, వార్డుబాయిలు సహకారంతో రౌండ్ ద క్లాక్ సేవలు అందుతున్నాయి. పేషెంట్లకు కౌన్సిలింగ్ ద్వారా మనోధైర్యం కల్పించడమే కాకుండా, వారు సమాజంలో తిరిగి సానుకూలంగా జీవించేందుకు ప్రోత్సాహం ఇస్తోంది. కుటుంబ సభ్యుల సహకారం వల్ల రోగులలో ఆరోగ్యకరమైన మార్పులు వస్తున్నాయి" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్, హెచ్.ఓ.డి డా. ఎల్. కిరణ్ కుమార్, ఎస్టాబ్లిష్మెంట్ సూపరింటెండెంట్ రవి కిషోర్, నందగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు

**ఖమ్మం,మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నేత, మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని (జూలై 24) పురస్కరించుకొని, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ప్రజల కోసం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కొరకు, పరిశ్రమలు, ఐటీ రంగం, మున్సిపాలిటీ అభివృద్ధిలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా ఐటీ రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలతో మమేకమై, రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా గుర్తుచేశారు.

## 40 కేజీల బెల్లం 2 లీటర్ల నాటుసారా పట్టివేత



**టేకులపల్లి - మహా :** నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తిని బొమ్మనపల్లి క్రాస్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ టాస్క్ పోలీసులు ద్విచక్ర వాహనం మీద తరలిస్తున్న (40) కేజీల బెల్లం, (02)కేజీల పటిక, (02) లీటర్ల నాటు సారాయి పట్టుకుని బిల్లుడు తండాకు చెందిన బానోతు కిషన్ మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బెల్లం పటిక, నాటుసారా ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్సై గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, శ్రావణి, రమేష్, పార్థసారథి పాల్గొన్నారు.

# గడ్డి మందుపై నిషేధం విధించాలి



**ఖమ్మం,మహా:** తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియోగించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును క్షణికావేశంలో తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని.. కేంద్ర ప్రభుత్వం దీనిని నిషేధించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. బుధవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. వైద్య చికిత్సలో విరుగుడు లేక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోతున్న రైతులు, వ్యవసాయ కూలీలు, యువకుల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పారాక్వాట్ పై 60 కి పైగా దేశాలు నిషేధం విధించాయని తెలిపారు. దీని వినియోగంతో పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉందని, గోధుమలు, పప్పు ధాన్యాలు వంటి ప్రధాన పంటల్లో ఈ గడ్డి మందు అవశేషాలు గుర్తించారని, ప్రజల ఆరోగ్యానికి కూడా హాని పొంచి ఉందని పేర్కొన్నారు.

## మీసేవ సేవలను సీఎస్సీవిఎల్ఏలకు ఇవ్వాలి



**టేకులపల్లి - మహా :** ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలకు డిజిటల్ సేవలను అందిస్తూ సీఎస్సీ వీఎల్ఎలు(విలేజ్ లెవల్ ఎంట్రప్రెనర్స్) ఎంతో సమర్థంగా పనిచేస్తున్నారు. గ్రామాల నుండి జిల్లాలకూ వెళ్లకుండానే పౌరులు నిత్యావసర డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు, రేషన్, పెన్షన్, స్కాలర్షిప్, పాన్ కార్డు, వంటి ఎన్నో ప్రభుత్వ సేవలు పొందడానికి సీఎస్సీ కేంద్రాలు ప్రధాన వేదికగా మారాయి. కానీ, ఇటీవల మీసేవ కమిషనర్ తీసుకున్న నిర్ణయం ప్రకారం మీసేవ సేవలను ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా మాత్రమే ఇవ్వాలన్నది వీఎల్ఎలకు అన్యాయం చేయడం జరుగుతుంది. మీ సేవ సేవలు కూడా గ్రామీణ ప్రజలకు చేరువ చేయడం కోసం పనిచేస్తున్న వీఎల్ఎలకు ఇవ్వడం వలన ప్రభుత్వానికి భారం తగ్గి, ప్రజలకు ఎక్కువగా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సీఎస్సీ వీఎల్ఎ డిమాండ్స్.. –మీసేవ సేవలను సీఎస్సీ వీఎల్ఎలకు అందుబాటులోకి తీసుకువచ్చి వీఎస్ఏ కేంద్రాల ద్వారా అందించాలి. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఒకే కేంద్రంలో అన్ని రకాల సేవలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలి. –వీఎల్ఎల కష్టాలను గుర్తించి ప్రభుత్వ పరిరక్షణ కల్పించాలి –గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ భారత్ లక్ష్య సాధనకు వీఎల్ఎలు మద్దతు.. –మీసేవ సేవలను వీఎల్ ఏలకు అప్పగించడం ద్వారా గ్రామీణ పౌరులు మరింతగా లబ్ధి పొందతారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**తల్లాడ, జులై, 23 (మహా ):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా ఈరోజు తల్లాడ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ,ఎస్పి,సి) ఆధ్వర్యంలో గౌరవ తాసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, గో, నో,25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల,బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి సంఘాల నాయకులు లాల్ సయ్యద్, తాళ్లూరి శ్రీనివాసరావు ఇమ్మనియేల్ రాజు, ఇందుప్రియ, గిరిజారాణి,మురళీకృష్ణ,రత్నకుమారి, సనత్ కుమార్, శ్రీదేవి, వింధ్యాధర,జగదీష్ కుమార్,రత్నలీల, శారదా దేవీ,ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి దేవాలయం భూములు వేలంపాట ఖరారు



**నేలకొండపల్లి, జూలై 23 మహా:** నేలకొండపలి శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానం భూముల వేలం పాటలో మూడు సంవత్సరాలు వేలం పాఠం నిర్వహించారు. భూముల కౌలుకు సంబంధించి...మూడు సార్లు వేలం పాట నిర్వహించారు..కానీ భూములు ఆక్రమణకు గురించి రైతులు నిలదీశారు. రైతుల నిరసన తో వాయిదా పడ్డాయి...బుధవారం నాలుగోసారి నిర్వహించారు. పాలకవర్గం చైర్మన్ మన్నె రవి చొరవ తీసుకుని...హద్దులు త్వరలోనే ఏర్పాటు చెపిస్తను అని హామీ ఇచ్చారు. దీంతో రైతులు అంగీకరించారు. వేలంపాట ఒక సంవత్సరంనకు 2,41,000 రూపాయల వేలంపాట ఖరారు చేసారు. వేలం లో ఉప్పలయ్య అనే రైతు దక్కించుకున్నారు. మొత్తం పొలం 13 ఎకరాల 25 కుంటలకు వేలం ఖరారు చేశారు.. ఈ కార్యక్రమంలో చైర్మన్ మన్నె రవి ఈవో కాముని శ్రీకాంత్ పూజారి రాము డైరెక్టర్లు గుండెపొంగు శ్రీను, మణెమ్మ, కైలాస గోపి, పి .సాలయ్య, చట్టు శ్రీను, సురేష్ రైతులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి బివికె సేవలు గొప్పవి

**ఖమ్మం అర్బన్, మహా:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బోడేపూడి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ తెలిపారు బుధవారం బి వి కే ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు ఉచితంగా మిత్ర ఫౌండేషన్ ఎన్నారై పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడం విద్యార్థులు ఉద్యోగాలు కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి నామమాత్రపు ఫీజు తో హాస్టల్ వసతి గ్రంథాలయం కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలతో బి వి కే సేవలు అమోఘమని ఆయన తెలిపారు.

# ఘనంగా అమ్మవారికి ఆషాఢ బోనాలు

## ఊట్లపల్లిలో ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు







**అశ్వారావుపేట, జూలై 23, మహా:** అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి బోనాల జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దాసరి రాంబాబు ఆధ్వర్యంలో అమ్మవారికి చీరా, సారె సమర్పించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి బోనాలు, పట్టు వస్త్రాలు సమర్పించి నైవేద్యాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దాసరి రాంబాబు మాట్లాడుతూ – కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ముత్యాలమ్మ తల్లి పేరు పొందింది. అమ్మవారి కృపతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు. ప్రజల సహకారంతో బోనాల మహోత్సవాలు కనుల పండుగగా జరగాయని, భక్తుల విరాళాలతో ఆలయ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామన్నారు.

## స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలే లక్ష్యం



**తల్లాడ,మహా :** ఈరోజు తల్లాడ లోని జిఎన్ఆర్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు.చల్లా నాగులు అధ్యక్షతన,జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్య చరణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యచరణకు ముఖ్య అతిథులుగా, నంబూరి రామలింగేశ్వరరావు, సత్యనారాయణ ఈ సందర్భంగా, మాట్లాడుతూ త్వరలో జరగబోయే, ఎం,పీ,టీ,సీ జ,డ్పి,టి,సి ఎన్నికలలో భాజపా అన్నిస్థానాలలో పోటీ చేస్తుందని అత్యధిక స్థానాలు గెలవడమే మన లక్షమని వారు తెలిపారు.ప్రజలు భాజపా అందునా అభిమానంతో ఉన్నారని ఎన్నిక వస్తే భాజపాకు ఓటు వేయాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు.గత ప్రస్తుత ఏలుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోకి పరిపాలనను గాలికి వదిలేసి ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు ప్రవర్తిస్తున్నారని తెలిపారు వారు ఇచ్చిన హామీలలో కనీసం అమలు చేయడంలో వైఫల్యం చెందారని పేర్కొన్నారు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలలో ప్రభుత్వం పై వ్యతిరేకత మూటగట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షుడు చల్లనాగులతో పాటుగా జిల్లా కౌన్సిల్ సభ్యులు గాద కృష్ణారావు, మండలం ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్,పెరిక కిరణ్, కోశాధికారి, యొద్దనపూడి శ్రీనివాస్ రావు ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన రావెళ్ల కృష్ణారావు

**నేలకొండపల్లి, జూలై 23 మహా:** హైదరాబాద్ లోని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు,ముతాపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లం వాసు లు కలిశారు. ఈసందర్భంగా ముతాపురం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి కి విన్నవించారు.గ్రామంలో ఇంకా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని కోరారు.దానితో పాటు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని మంత్రిని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చూడాలని మంత్రికి వారు విన్నవించారు. అనంతరం మంత్రి నీ ఘనంగా సన్మానించారు.



# ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ రూపొందించాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 23 (మహా):** ప్రపంచంలో గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్శిటీని రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, విదేశాలలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను సందర్శించి అభ్యాసం చేసి, అక్కడి అనుభవాల ఆధారంగా మౌలిక సదుపాయాలు, కోర్సుల రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అంతేగాక, విద్యార్థులకు పరిశోధనలో ప్రోత్సాహం కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు పొందేలా యూనివర్శిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. దీనికోసం "ఆర్ యు ఎస్ ఎ" నిబంధనల ప్రకారం నిధుల సమీకరణ చేయాలని కూడా పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన కీలక అధికారులంతా సమావేశంలో పాల్గొని, ప్రపంచంలో మొట్టమొదటి ఎర్త్ సైన్స్‌కు ప్రత్యేకమైన యూనివర్శిటీ స్థాపనకు అవసరమైన చర్యలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రికి సమర్పించి, వారి ఆమోదంతో ఆగస్టులో యూనివర్శిటీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కాలంలోనే ఈ యూనివర్శిటీకి సంబంధించిన సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ సంపదకు కేంద్రంగా నిలుస్తుందని, జిల్లాలోని ఖనిజ వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని, శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వం మద్దతు తీసుకురాగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జియాలజీ, భూవిజ్ఞానానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు ఉన్నా, పూర్తిగా ఎర్త్ సైన్స్‌కు అంకితమైన విశ్వవిద్యాలయం ఇదే మొదటిదని స్పష్టమైంది. జిల్లాలో ఎర్త్ సైన్సీ యూనివర్శిటీ ప్రారంభించడం జిల్లా అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. జిల్లా, రాష్ట్ర, మరియు దేశంలోని విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా వారి యొక్క విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి మరియు మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించటానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

## లాభసాటి పంటల సాగు దిశగా దృష్టి సారించాలి

రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి క్రాస్ రోడ్ నుంచి పరికలబోడు, కొర్లపూడి క్రాస్ రోడ్డు నుంచి కొర్లపూడి తండా వరకు రోడ్ల నిర్మాణ పనులను నెలన్నర రోజులలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల ఫోటో తీసుకుని వస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు పేదలకు అందేలా చూడాలని మంత్రి తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు అడిగితే తప్పనిసరిగా మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. గతం నుంచి తనకు ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు.



## మహిళల చిరునవ్వులతో..

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 23 (మహా):** మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు విద్యాచందన మరియు కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో 6680 కోట్లు ఆదా అయ్యాయి అని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

# ఎరువుల ఫిర్యాదుల సెల్ ఏర్పాటు

**ఖమ్మం, మహా:** జిల్లా కేంద్రం, కలెక్టరేట్ లో ఎరువుల ఫిర్యాదు సెల్ ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం తెలిపారు. ఎరువులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఉన్న టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి జిల్లాలో 3 లక్షల 80 వేల 852 ఎకరాల్లో ప్రధాన పంటలైన వరి, ప్రత్తి, అపరాలు, మొక్కజొన్న సాగులో ఉన్నాయన్నారు. వానాకాలం పంట కాలం మొత్తానికి 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 26 వేల 464 మెట్రిక్ టన్నుల డిఏపి, 20 వేల 857 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 88 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6 వేల 780 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి అవసరమని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. రైతులు తమ ఆధార్ కార్డ్ పిఓఎస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు సెల్ టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు కొరకు సెల్ నెం. 8977741771 ని ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# జూలూరుపాడు విద్యాసంస్థల బంద్ విజయవంతం




జూలూరుపాడు జూలై 23 (మహా):: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన జూలూరుపాడు విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పరిమళ పవన్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు 8 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏర్పడి దాదాపు 19 ఏళ్లు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాపల మడుగు హర్ష వర్ధన్ సాయి తేజ రామ్ చరణ్ వాసు, ఏఐవైఎఫ్ మండల నాయకులు పవన్ కుమార్, నాగరాజు సంతోష్ కిరణ్ కుమార్ సురేష్ తదితరుల పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్య లు పరిస్కారం చేయండి



**తల్లాడ, జులై, 23 (మహా ):** విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతు తల్లాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులని బహిష్కరణ చేసి నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( , పి డి ఎస్ యు )ఖమ్మం జిల్లా కోశాధికారి గాజుల శశి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయడం లో ప్రభుత్వం విఫలం అయింది అని, నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేదని, జిల్లా లో రెగ్యులర్ పూర్తి స్థాయి లో ఉపాధ్యాయులు లేక విద్యారంగం కుంటూ పడిందని, విద్యా నాణ్యత పడిపోయిందని, దేశంలో తెలంగాణ విద్యా శాతం అట్టడుగునా ఉన్నదని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయికరణ చేస్తున్నారని అన్నారు.

# టెండాల్ సూపర్వైజర్ పోస్టుకు ప్రాక్టికల్ టెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం , జులై 23(మహా):** సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో బుధవారం టెండాల్ సూపర్వైజర్ పోస్టు కొరకు యాజమాన్యం ప్రాక్టికల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టెండాల్ సూపర్వైజర్ పోస్టు 1 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్థులు ఇద్దరు దరఖాస్తు చేసుకొగా వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశాల మేరకు టెండాల్ సూపర్వైజర్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఏరియా వర్క్ షాప్ లో టెండాల్ సూపర్వైజర్ టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించారు.

FOLLOW: @ANNTELUGU
24-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## కొత్తగూడెంలోని భవిత కేంద్రాన్ని సందర్శించిన విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 23 (మహా):** కొత్తగూడెంలోని భవిత కేంద్రాన్ని విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా సందర్శించి, దివ్యాంగ పిల్లలతో వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు . ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అందవలసిన సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల యొక్క కౌశలాలను అభివృద్ధి పరచుకొని, సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే విధంగా ఈ భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. దివ్యాంగ పిల్లలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలాస్ , ఉన్నత విద్యాశాఖ కమీషనర్ దేవసేన, కలెక్టర్ జితేష్ వి పాటిల్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సౌరబ్ శర్మ, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ రాజీవ్ , మదన్ మోహన్ , ఆర్ జే డి సత్యనారాయణ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి , జిల్లా కోఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

**టేకులపల్లి - మహా :** వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టేకులపల్లి లో వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా జరిగిందని పి డి యస్ యు ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి గంగాధర గణేష్ , ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కిషోర్, పి డి యస్ యు టేకులపల్లి మండల నాయకులు భార్గవ్ అన్నారు పాఠశాలలు కళాశాలల బంద్ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీచర్స్, లెక్చరర్స్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అమలు చేయాలన్నారు. గురుకులాలకు, ఎస్ఎంఎస్ హాస్టల్లకి సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ సురేష్,కిషోర్,శైలజ,జీవన్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.




## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మధిర, మహా:** మధిర మున్సిపాలిటీ పరిధితో పాటు మండలంలోని గ్రామాల్లో చెరువులు వాగులు కలిగిన గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. వాతావరణ శాఖ వెల్లడించిన విధంగా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండే నేపథ్యంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో మధిర మండలం పై ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో వాగులు పొంగిపొర్లే అవకాశం ఉన్నదని తద్వారా ఆ నీరు లోతట్టు ప్రాంతాల మీదుగా చెరువులను చేరుతూ ప్రవహించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు మున్సిపల్ అధికారులు ప్రజలను కోరారు.



## దండి సురేష్ కు శుభాకాంక్షలు: ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం సిటీ, మహా:** సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన దండిసురేష్ ను మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు,మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తాసీతారాములు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం,గీతా వెంకన్న,కనకం జనార్దన్ తదితరులు కలిసి బుధవారం సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# నాణ్యమైన ఆహారాన్ని అందేలా పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లలో నాణ్యమైన ఆహారాన్ని తాజాగా విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం తెలిపారు. జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలచే 122 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 13 వేల 876 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉచిత విద్యతో పాటు వసతి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. ఇందులో బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఎస్సి సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలలు నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పకడ్బందీ కార్యాచరణ చేశామన్నారు. రోజూ రెండు అల్పాహారాలు, సన్న బియ్యంతో వండిన అన్నంతో కలిపి ఏడు రకాల పదార్థాలు, గుడ్డు, నెలకు ఆరుసార్లు మాంసాహారంలతో విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించేలా ప్రభుత్వం మెనూ అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.సంక్షేమ హాస్టళ్లలో భోజనం, వసతి పర్యవేక్షణ కు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా కేటాయించామన్నారు. ప్రత్యేక అధికారులు, వారి పరిధిలోని సంక్షేమ హాస్టళ్లలో ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడి ప్రాంగణంలో పాటిస్తున్న పారిశుద్ధ్య చర్యలు, పిల్లలకు వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యత, త్రాగునీటి సరఫరా, వంట ప్రదేశం పరిసరాలు, కిచెన్ రూమ్ లో పరిశుభ్రత, మెనూ ఎలా పాటిస్తున్నారో వంటి పలు అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. వారానికి ఒకసారి ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతోనే భోజనం చేసి, భోజనం నాణ్యత, మెరుగైన సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు, సమస్యలపై నివేదిక సమర్పిస్తారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోకి అనుమతించడం లేదని, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం శుచికరమైన, రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

**ఖమ్మం అర్బన్, మహా:** ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమం అమలుకు నిరంతర పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ మహాసభలో నిర్ణయించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పాలక వర్గాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు మధిరలోని పోటు ప్రసాద్ నగర్ లో జరిగిన సిపిఐ మహాసభ వివరాలను వెల్లడించారు. కార్యదర్శి, సహాయ కార్యదర్శితో పాటు పార్టీ కోశాధికారిగా కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. 314 గ్రామశాఖలకు ప్రాతినిథ్యం వహిస్తూ 621 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఇందులో 72 మంది మహిళా ప్రతినిధులు ఉన్నారని మొత్తం ప్రతినిధుల్లో 50 శాతానికి పైగా యువత ఉండటం కమ్యూనిస్టు ఉద్యమంలో యువత భాగస్వామ్యం పెరగడం శుభ సూచకమన్నారు. 91 మందితో కౌన్సిల్ను ఏకగ్రీవంగా ఎన్నుకుని పార్టీ ఐక్యతను దాటామని ఆయన తెలిపారు.




## ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం పాత లచ్చగూడెం గ్రామా వాసి కోరం హనుమంతు ప్రమాదంలో మరణించగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి నివాసనికి వెళ్లి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ – ఉమా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు మహా లక్ష్మి, నాయకులు దొడ్డ కోటేష్, పాషా, సంపత్,తదితరులు పాల్గొన్నారు.



# కొండబాల మార్పు ఖాయమా?

## బీఆర్ఎస్ ను వీడనున్న మధిర నేత

- మంత్రితో రహస్య చర్చలు పూర్తి
- కాంగ్రెస్ చేరికకు రంగం సిద్ధం
- వచ్చే ఎన్నికలపై ప్రభావం తప్పదన్న కాంగ్రెస్

**ఖమ్మం,మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ మార్పుల హెూరు మళ్లీ వేగంగా మారుతోంది. బీఆర్ఎస్ కు చెందిన కీలక నేత, మధిర నియోజకవర్గంలో గట్టి ఆధిపత్యం కలిగిన కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ చేరికకు రంగం సిద్ధం చేసుకుంటున్న ప్రకటన రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాష్ట్ర స్థాయిలో చైర్మన్ పదవికి హామీ తీసుకున్న ఆయన.. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పే సన్నాహాల్లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒక వైపు జిల్లాలో పార్టీ మార్పుల తాత్కాలిక ప్రకంపనలు కనిపిస్తున్నా, దీని ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు పొడవుగా కొనసాగనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చేరిక వెనుక వున్న మంత్రుల భూమిక, గూడచాటుగా నడిచిన చర్చలు, అనుచరులకు పంపిన సంకేతాలు అన్నీ కలిపి ఇది బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బగా ముద్ర పడనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ గాలి మారనుంది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ఇప్పటికే ఆయన ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రితో హైదరాబాద్‌లో పలు గంటలపాటు చర్చలు జరిపినట్లు సమాచారం. జిల్లా స్థాయిలో మాత్రమే కాకుండా, రాష్ట్ర స్థాయిలో కీలక కార్పొరేషన్ పదవి హామీ తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది.

### అనుచరులకు సంకేతాలు

హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన కొండబాల, మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తన అనుచర నేతలతో రెండు రోజుల పాటు మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. ముదిగొండ మండలానికి చెందిన బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ యాదవ్, బోనకల్‌కు చెందిన బంధం శ్రీనివాస్ లాంటి ప్రముఖులు కూడా ఈ చేరికకు సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. మిగతా మండలాల్లోనూ చర్చలు పూర్తయిన అనంతరం



భారీ స్థాయిలో చేరిక ఉండే అవకాశమున్నట్లు సమాచారం.

### రాజకీయ ప్రయాణం సుదీర్ఘమే

కొండబాల రాజకీయ ప్రస్థానం విశిష్టమైనది. వైరా నియోజకవర్గం కలకొడిమ గ్రామానికి చెందిన ఆయన, తెలుగుదేశం పార్టీ నుండి మొదలైన రాజకీయ జీవితంలో 1992%–%95 మధ్య డీసీసీబీ చైర్మన్‌గా, 1999లో మధిర ఎమ్మెల్యేగా, 2017లో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అనేక హెూదాల్లో సేవలందించారు. ముఖ్యమంత్రి కోటాలో పదవులు పొందిన అనుభవం ఉన్న ఆయనకు జిల్లా రాజకీయాల్లో విస్తృత పరిచయం, నాయకత్వ చతురత ఉన్నవారిగా పేరు ఉంది.

### బీఆర్ఎస్ నేతల్లో భయానక మౌనం.

బీఆర్ఎస్ లోని నేతలలో కొందరు కొండబాల చేరికపై స్పందించేందుకు ఇష్టపడకపోయినా, ఆత్మీయంగా ఉన్న అనుచరులలో కలకలం మొదలైంది. "మరో మూడేళ్లు బీఆర్ఎస్ లో చేసేది ఏమీ లేకపోవడం, భవిష్యత్తుపై ఆశలు లేకపోవడం వల్లే కొందరు నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు" అని పార్టీకి చెందిన కీలకనేత వ్యాఖ్యానించారు. కొండబాల చేరికతో పాటు మరికొందరు నేతల బాటలో నడవబోతున్నారని సమాచారం వస్తోంది.

### వచ్చే స్థానిక ఎన్నికలపై ప్రభావం

కొండబాల చేరికతో మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పునశ్చేతన చెందనుందని విశ్లేషకుల అభిప్రాయం. ఆయనకు గల సామాజిక వర్గ ప్రభావం, రాజకీయ అనుభవం, మద్దతుదారుల బలంతో కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఊపొస్తుం దని భావిస్తున్నారు. బీఆర్ఎస్ లో అసంతృప్తి బహిరంగమవుతుండటంతో, కాంగ్రెస్ స్ట్రాటజీకి ఇది అనుకూల అవకాశంగా మారనుంది.

### చేరిక ఖమ్మంలోనే?

హైదరాబాద్‌లో చేరిక కార్యక్రమం ఉండబోతున్నదని ఆది సమాచారం వచ్చినా, జిల్లా మంత్రుల సూచనతో ఖమ్మంలోనే పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేసి, దానిని రాజకీయంగా వేదికగా మలచాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ చేరిక ద్వారా కాంగ్రెస్ పార్టీలో కొత్త శక్తి రావడం ఖాయం అని నమ్మకంగా చెబుతున్నారు. కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి చేరికతో ఖమ్మం జిల్లాలో రాజకీయ చరిత్రలో మలుపు వచ్చే అవకాశం ఉంది. ఒక పెద్ద సామాజిక వర్గాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఆయన బలంగా ఉండటం వల్ల ఈ పరిణామం బీఆర్ఎస్ కు గట్టి దెబ్బే అవుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

## రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మధిర, మహా:** మధిర మండల పరిధిలో నాగపూర్ అమరావతి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఉదారంగా వ్యవహరించి న్యాయమైన పరిహారం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యం అలసత్వం కారణంగా పరిహారం వాస్తవ రైతులకు కాకుండా వక్ఫ్ బోర్డు కు జమ చేసిన తీరుకు బిజెపి రాష్ట్ర మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు శివరాజ్ సుమంత్, జిల్లా నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు,మర్శకట్ల స్వర్ణకార్, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,మాదిరాజ్ సాయిరాం, ఎండి గౌసు శంకర్, బాధిత రైతులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

కారేపల్లి, మహా: విద్యా సమస్యలపై బుధవారం విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ కారేపల్లిలో విజయవంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ జరింగింది. విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థలను బంద్ చేయించారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎస్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్, ఆదెర్ల వినయ్ లు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ విద్యను రక్షించుకోవాలని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్, సంపత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**కారేపల్లి, మహా:** విద్యారంగంలో ఏళ్ల తరబడి పెరుకపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న జీవో నెం. 25 సవరింరించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్దించాలని వినతిలో కోరారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ గడువుతీరని దానిపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పదవీ విరమణ ఉపాధ్యాయుల బెనిఫిట్స్, పెండిరగ్ లో ఉన్న డిఏ ల విడుదల చేయాలని పీఆర్సీ రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 కారణంగా చాలా మంది స్థానికత కోల్పోయారని వారికి న్యాయం చేయాలన్నారు. అన్ని రకాల పెండిరగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు బానోత్ రాందాస్, కేవీ కృష్ణారావు, బానోత్ మంగీలాల్, ఎం.హరీష్, బీ.శ్రీనివాసరావు, అజ్మీర బన్సీలాల్, అజ్మీర వీరునాయక్, నాగలక్ష్మి, ఫణికుమార్, రామకృష్ణ, అజ్మీర దారు, చిట్టిబాబు, రాంబాబు, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



కారేపల్లి, మహా: కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్ బుధవారం నీటి ప్రవాహంలో చిక్కుకోని ప్రమాదం నుంచి బయటపడ్డారు. గాదెపాడు రైల్వే అండర్ బ్రిడ్జీ లో వర్షాలకు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. వ్యవసాయ పంటలను పరిశీలన, ఎరువుల దుకాణాల తనిఖీకి కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్‌కుమార్ చీమలపాడు ప్రాంతానికి వెళ్లటానికి బస్వాపురం, చర్లపల్లి మీదిగా వెళ్తున్నాడు. గాదెపాడు సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జీ లో నీరు ప్రవహిస్తుండగా ఆ నీటి ఉధృతిని అంచనా వేయకుండా తక్కువగా వస్తున్యాని తలంచిన ఏవో బ్రిడ్జీ నీటిలో నుండి కారును తీసుకవెళ్ళక నీటి ఉధృతికి కారు అగి నీటిలో చిక్కుకుంది. నీరు 5 మీటర్లు ప్రవహిస్తుండటంతో కారు ఎటు వెళ్లలేని పరిస్థితి వచ్చింది. ప్రమాదాన్ని పసిగట్టిన చుట్టుపక్కల రైతులు కారు వద్దకు వెళ్ళి అతి కష్టం మీద కారు డోర్ తీసి ఏవోను రక్షించారు. దీంతో పెద్దప్రమాదం తప్పింది.ఏవో కారును తాళ్లు కట్టి బయటకు లాగారు.

# ఆటోని ఢీకొన్న బొలెరో ట్రాలీ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం పాత లచ్చగూడెం గ్రామానికి చెందిన కోరం హనుమంతు చింత నాగేష్ వేప శ్రీలత ముగ్గురు వ్యక్తులు ఆటోలో లచ్చగూడెం నుండి టేకులపల్లి వైపుగా వెళ్తుండగా ఉదయం సుమారు 11:30 నిమిషాలకు దంతల తండా గ్రామ సమీపంలో చెరువుగట్టు వద్ద వెనక నుండి బోలోరా ట్రాలీ నడుపుతున్న ట్రాలీ డ్రైవర్ ఆదినారాయణ కోయగూడెం గ్రామం నడిపి ముందు వెళ్తున్న ఆటో డీ కొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న కొమరం హనుమంతుకు తలకు చేతులకు బలమైన గాయాలు అయ్యాయి వేపశ్రీలతో కాలికి బలమైన దెబ్బ తగలగా వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కొమరం హనుమంతు కు మమత హాస్పిటల్ ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మృతి చెందారు కొమరం హనుమంతు కొడుకు కొమరం వీరభద్రం కేసు నమోదు చేశామని టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**నేలకొండపల్లి, జూలై 23 మహా :** ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి మండలంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,




కళాశాలలను మూసివేశారు. విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ప్రదర్శనగా బయలుదేరి నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ

**ముదిగొండ జూలై 23 మహా:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను మండల కేంద్రమైన ముదిగొండలో లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు.ముదిగొండకు చెందిన కందుకూరి రాకేష్ కు మొట్టమొదట రేషన్ కార్డు అందజేశారు.ఈసందర్భంగా కాంగ్రెస్ ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులతో లబ్ధిదారుల కుటుంబాలలో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల అవసరాలను తీర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో మాటలతోనే పబ్బం గడిపారే,తప్ప రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మాట ఇస్తే సమస్య తీరినట్లే అని కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందన్నారు.ఈకార్యక్రమంలో తాహాశీల్దార్ సునీతఎలిజిబిట్,ఆర్ఐలు కళ్యాణి, ప్రసన్నకుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్,ముదిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు,నాయకులు కందిమల్ల వీరబాబు,మాదాల శ్రీనివాస్,బి శ్రీను, కొమ్ము నరసింహారావు రేషన్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**ముదిగొండ జూలై 23 మహా:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముదిగొండ మండలంలో ప్రైవేటు,ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ బుధవారం విజయవంతమైంది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బోడ వెంకట్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు.ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్,టీచర్స్ పోస్టులతోపాటు,ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కొమ్ము మహేష్,సిహెచ్ నవీన్,బంక శ్రీ చరణ్,అఖిల్ రాజు,పోనుకుల సంతోష్ యాదవ్, మహేష్ చారి,చరణ్ షేక్ సాదిక్,పల్లె లక్ష్మణరావు, వీరబాబు,మంగి మహేష్,వేల్పుల భగత్, కె భాను,బొడ్డు వినయ్,నాగచైతన్య,మాధవరావు,ఉపేందర్ పాల్గొన్నారు.

# కమ్యునిస్టులకు మార్గదర్శి యార్లగడ్డ శ్రీరాములు

**దమ్మపేట , జూలై 23 మహా :** మండల కేంద్రంలో దివంగత సిపిఐ పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు 32 వ వర్ధంతి దమ్మపేట సిపిఐ మండలపార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండలకార్యదర్శి సుంకిపాక ధర్మా అధ్యక్షతన జరిగింది .తొలుత యార్లగడ్డ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ధర్మా మాట్లాడుతూ ప్రపంచంలోనే మహత్తరమైన సిద్ధాంతం కమ్యూనిస్టు యార్లగడ్డ అన్నారు.సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండా చేతబూని సమసమాజం కోసం , కష్టజీవుల కోసం తన జీవితం మొత్తం పేద ప్రజల అభ్యున్నతి కోసం పణంగా పెట్టిన అలుపెరుగని పోరాటయోధుడు కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు అన్నారు.

# మహిళల చిరు నవ్వులే ప్రభుత్వానికి ఆశీర్వాదాలు

## మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, మహా:** మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరం క్రొత్త బస్టాండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఆర్టిసి ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనిత, జ్యోతి అనే మహిళలు, శ్వేత అనే విద్యార్థిని తమ కుటుంబానికి ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల నెలకు 3 వేల రూపాయల వరకు ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలకపాత్ర పోషించిన శ్రీమతి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో డిసెంబర్ 9






న మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. చిన్న ఉద్యోగాలు, వ్యాపారాలు చేసే మహిళలకు ఉపయోగకరంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం ఉందని, 20 నెలల కాలంలో ప్రభుత్వం ఈ పథకంపై 6700 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఆర్టీసీ సంస్థ నిలబడేందుకు ఈ పథకం ఉపయోగ పడిందని అన్నారు. మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు కూడా మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే అన్ని పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తామని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అమలు జరిగిన తీరును పరిశీలించి పక్కన రాష్ట్రాలలో ఉచిత ఆర్టీసీ బస్సు పథకం ప్రారంభమవుతుందని, మన తెలంగాణ దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని అన్నారు. సజ్జనార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సమర్ధవంతంగా పని చేస్తుందని అన్నారు. పాత బస్టాండ్ రద్దీ అవుతుంటే గత పాలకుల హయాంలో తానే కొత్త బస్టాండ్ నిర్మాణానికి రూపకల్పన చేశానని, మల్టీప్లెక్స్, ఫుడ్ కోర్టు, ఇతర సౌకర్యాలతో ఏర్పాటు చేయాలి అనుకున్నామని అన్నారు.

# దోమల దండయాత్ర

**నేలకొండపల్లి , జూలై 23 మహా :** ఫాగింగ్ యంత్రాలు ఉన్నవి వాడరు.. ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయాల్సి ఉన్నా అదీ సరిగా జరగదు. ఇదీ నేలకొండపల్లి . ఏటా ఫాగింగ్, స్ప్రేయింగ్తో దోమల నివారణ మందులు కొనుగోలు, యంత్రాలకు డీజిల్ తదితర ఖర్చులకు రూ.లక్షలు, వెచ్చిస్తున్నట్లు చూపిస్తున్నా దోమల కట్టడి చర్యలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో అందుకు తగిన కార్యాచరణ కనిపించడం లేదు. దోమల ఉధృతికి సాయంత్రమైతే ఆరుబయటే కాదు.. ఇళ్లల్లోనూ ఉండలేని పరిస్థితి నెలకొంది. దోమల బెడదతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దోమల దండయాత్ర... నెలకొండపల్లి, మరియు గ్రామాలలో దోమలు దండయాత్రలు చేస్తున్నాయి. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు గ్రామాలలో ఎక్కడికక్కడే నీళ్లు ఆగిపోయి ఉండడంతో దోమలు తేనెటీగల్లాగా గుంపులు గుంపులుగా ముసిరేస్తున్నాయి. సాయంత్రమైతే చాలు దోమలకు నో ఎంట్రీ బోర్డు పెట్టినట్లు ఇంట్లో తలుపులు వేసేస్తున్నారు. అయినా చిన్న సందు కనిపించిన దోమలు చొరబడి ప్రజా



రక్తాన్ని పీల్చేస్తున్నాయి. గ్రామాలలో డ్రైనేజీ కాలువలు ఎక్కువగా ఉండటం వలన దోమలు వీరవిహారం చేస్తున్నాయి. దోమలతో కంటిమీద కునుకు లేకుండా పోతుందని కాలనీ ప్రజలు వాపోతున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వైరల్ వ్యాధులు వ్యాపిస్తాయేమోనని బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదిస్తున్నామని, కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అలౌట్, గుడ్ నైట్, దోమలు రాకుండా ఇతర విశ్వప్రయత్నాలు చేసిన ఫలితం దక్కడం లేదని గ్రామాలలో ఉండే ప్రజలు అంటున్నారు. అధికారులు దోమల నియంత్రణ చర్యలు చేపట్టి ప్రజలను కాపాడాలని గ్రామాలలో ప్రజలు కోరుతున్నారు. రోజూ వర్షాలు కురుస్తుండడంతో వీధుల్లో నీరు నిల్వ అవుతున్నది. దోమలు వ్యాప్తి చెందుతుండడంతో సీజనల్ వ్యాధుల విజృంభణ ప్రారంభమైంది. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# గోవిందపురం సమస్యపై స్పందించిన యంత్రాంగం

## రెండేళ్ళ నిర్లక్ష్యానికి మహా పత్రిక కథనంతో పరిష్కారం

### కదిలిన అధికారగణం.. ప్రజల హర్షం





మహా ఎఫెక్ట్

**బోనకల్,మహా:** ప్రజల సమస్యలపై పత్రికల ప్రాముఖ్యత, నిబద్ధత గల జర్నలిజం ఎంత ప్రభావాన్ని చూపగలదో బోనకల్ మండలం గోవిందపురం గ్రామ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. రెండు సంవత్సరాలుగా పట్టించుకోని సమస్యపై మహా పత్రిక కథనం వెలువడిన కొద్ది గంటలలోనే యంత్రాంగం నిద్ర లేచి స్పందించడం, పోలీసు విభాగం సమయస్ఫూర్తితో సకాలంలో స్పందించడంతో ప్రజల సమస్య తీరింది. బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామంలో మహా పత్రిక ప్రచురించిన కథనం ప్రభావంతో అధికార యంత్రాంగం తక్షణమే స్పందించింది. గత రెండు సంవత్సరాలుగా గ్రామ రైతులు వరుసగా ఎంపీడీవో, పంచాయతీ అధికారులకు సమస్యను తెలియజేస్తూ వినతిపత్రాలు అందజేసినా, ఎటువంటి స్పందన రాకపోవడంతో వారిలో అసంతృప్తి పెరిగింది. రైతులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, పంటలకు నీరు చేరకపోవడం, గ్రామంలో కొనసాగుతున్న నీటి నిలుపుదల సమస్యలను మహా పత్రిక కథనంలో ప్రస్తావించగా... ఆ కథనానికి ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించింది. వెంటనే రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ శాఖల అధికారులు గ్రామానికి చేరుకుని స్థానికులను సంప్రదించారు. రైతు వేదగ దగ్గర నిలిచిన నీటి ప్రవాహాన్ని జే సి బి ల సాయంతో మరొక వైపు మళ్లించి తక్షణ శాశ్వత పరిష్కారం అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటికే ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంతో, సమస్య పరిష్కార చర్యల సమయంలో ఇరు వర్గాలు వాదోపవాదాల్లో దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే సూచనలు కనిపించడంతో మధిర సీఐ, బోనకల్ ఎస్ఐలు స్వయంగా రంగంలోకి దిగారు. పోలీసుల సమక్షంలో ఇరు వర్గాలను మాట్లాడించి, సమస్యకు శాంతియుత పరిష్కారం చూపించారు. సంఘటన స్థలంలో పోలీసులు పర్యవేక్షణ కొనసాగించారు. ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వం, యంత్రాంగం తక్షణంగా స్పందించడమే కాకుండా.. మీడియా పాత్రకీ గౌరవం కలిగిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు మహా న్యూస్ ప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు. "రెండేళ్లుగా విన్నపాలన్నీ వ్యర్థం అయ్యాయి.. కానీ ఒక్క న్యూస్ కథనం మార్పు తీసుకొచ్చింది" అంటూ స్థానిక రైతులు భావోద్వేగంగా స్పందించారు.

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?

- గుంతలు పడిన రోడ్డుపై రోజు నరకయాతన
- రూ. 10 కోట్లు మంజూరు చేశారు అన్నారు
- బాగు చేయడం మరిచారు
- శేషగిరి వాసుల రోడ్డుపై ధర్నా
- స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్



**మహా , కొత్తగూడెం:** భారీ వాహనాల కారణంగా.. గుంతలు పడిన రోడ్డుపై రోజు నరకయాతన అనుభవిస్తున్న ఎవరు కనికరించడం లేదు. అదుపుతప్పి ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేడు. గుప్పెడన్ని హామీలు ఇచ్చిన నేతలు ముఖం చాటేశారు. రూ 10 కోట్ల రూపాయలు మంజూరు చేసామని సింగరేణి అధికారులు తప్పించుకు తిరుగుతున్నారు. ఇంతవరకు గుప్పెడు మన్ను పోసిన దాఖలాలే లేవు ఈ రోడ్డు ద్వారా పడుతున్న నరకయాతనను తక్షణమే రూపుమాపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని శేషగిరి నగర్ వాసులు డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. లారీల రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా శేషగిరి నగర్ మాజీ సర్పంచ్ ఆంగోత్ కిషన్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణ ప్రజలకు రాకపోకల సౌలభ్యం కోసం భారీ వాహనాలను సైతం శేషగిరి నగర పంచాయతీ నుంచి హేమ చంద్రపురం అడ్డరోడ్డు వరకు బైపాస్ రోడ్డు ద్వారా వాహనాలను తరలించి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించారు గాని ఆ భారీ వాహనాల ద్వారా మా ప్రాంతంలో రోడ్లన్నీ గుంతలు మయంగా మారాయని గత పాలకులకు సైతం ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ మా గోడు వినే వారే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ధర్మా ధర్నా చేస్తే కంటతగా మట్టితో గుంతలను పూడ్చివేసి చేతులు దులుపుకున్నారని ప్రస్తుత వర్షాకాలంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రాణ పోయే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన నేతలు కంటికి కూడా కనపడటం లేదని ఈ రోడ్డుని బాగు చేయాలంటే ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిందని అధికారులు, సింగరేణికు సంబంధించిందని సింగరేణి అధికారులు ఇంతకాలం దాటవేస్తూ వచ్చారని. మంజూరైన 10 కోట్ల రూపాయలతో తక్షణమే నిర్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని భీష్మించి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కొప్పుల రమేష్ ,నరేష్, మహిళా సమైక్య నాయకురాలు కనితి నాగమణి, కృపా రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో వర్ష బీభత్సం

## బొగ్గు గనుల్లో ఉత్పత్తికి ఆటంకం

**సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేరడంతో, రెండు రోజుల్లో లక్షా 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మందమరి, శ్రీరాంపూర్, కోయగూడెం ప్రాంతాల్లో ఓబి మట్టి తీత పనులు నిలిచిపోగా, మోటార్ల సాయంతో నీటిని బయటకు పంపే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అయినా బొగ్గు రవాణా మాత్రం నిలిపివేయకుండా కొనసాగించడం ఊరట కలిగిస్తోంది.**

**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బోనకాల్ మండలంలో అత్యధికంగా 113.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై జనం జీవితాలను చిగురుటాకులా ఊపేసింది. ఎర్రుపాలెం, మధిర, సత్తుపల్లి, నేలకోట మండలాల్లో భారీ వానల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల ధాటికి తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులో 28,600 క్యూసెక్కుల వరదనీటిని వదిలేంత స్థాయిలో 15 గేట్లు ఎత్తివేయాల్సి వచ్చింది. పలువురు రైతుల పంట పొలాలు నీట మునిగాయి. ముఖ్యంగా మధిర, చింతకాని, కొణిజర్ల ప్రాంతాల్లో రహదారులపైకి వరదనీరు ప్రవహించడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. అదే సమయంలో సింగరేణి బొగ్గు గనుల్లోకి భారీ వర్షం నీరు చేరడంతో బొగ్గు తవ్వకాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కమాండ్ ఏరియాల్లో అధిక వర్షపాతం, జలాశయాల్లోకి భారీగా చేరుతున్న వరద నీరు ప్రజల గుండెల్లో వణుకు లెత్తిస్తోంది. మున్సిపాలిటీలు, పంచాయతీల్లో అధికారులు అప్రమత్తమవు తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో సహాయక చర్యలు ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆకాశం తిరిగి మబ్బులు కమ్ముకున్న నేపథ్యంలో వర్ష బీభత్సం ఇంకా కొనసాగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం మరింత పెరిగింది ఖమ్మం జిల్లాలో వర్షకాలం పూర్తిస్థాయిలో ప్రభావం చూపిస్తోంది. గత 24 గంటల్లో బొనకాల్ మండలం అత్యధికంగా 113.2 మిల్లీమీటర్ల వర్షాన్ని నమోదు చేయగా, ఎర్రుపాలెం మండలం 96.8 మిల్లీమీటర్లతో రెండో స్థానంలో నిలిచింది. కుసుమంచిలో 82.8, ముదిగొండలో 69.4, ఖమ్మం రూరల్ లో 65.2 మిల్లీమీటర్లు నమోదవ్వగా, 21 మండలాల్లో సగటున 54.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ములుగు జిల్లాలో బొగత జలపాతం భీకరరూపాన్ని సంతరించు కోవడంతో అధికారులు సందర్శ కుల ప్రవేశాన్ని నిషేధించారు. 26వ తేదీ వరకు హెచ్చరికలు కొనసాగనుండగా, ము త్యందార, మామిడిలొద్ది వంటి జలపా తాలను కూడా తాత్కాలికంగా మూసివేశారు. మధిర మండలంలోని ఇల్లేందులపాడు గ్రామం వరద నీటితో పూర్తిగా మునిగిపోయింది. ముఖ్యంగా మధిర పెద్ద చెరువు నుండి వచ్చే ప్రవాహం, పంట పొలాల నుండి వచ్చే నీరు కలసి గ్రామాన్ని జలమయం చేశాయి. గత ఏడాది ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న ప్రజలు మళ్లీ అదే దుస్థితిలో చిక్కుకుపోయారు. నిత్యావసరాల కొరత, రహదారుల కోత, విద్యుత్ అంతరాయం ప్రజలను తీవ్ర ఇబ్బం దుల పాలుచేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహాల్లోకి వరద నీరు చేరడంతో విద్యార్థులను హుటాహుటిన ప్రభుత్వ కళాశాలలకు తరలించారు. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకోవడం శ్లాఘనీయం అయినా, మౌలిక వసతుల లేమిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.